PLATINUM JUBILEE YEAR

Visit Internet Edition @ www.jaminryot.com

# జమీన్‌రైతు

సంపుటి:76 సంచిక:3 21.1.2005 శుక్రవారం 12పేజీలు విడిప్రతి : రూ.3.00

**డి.ఆర్.ఉత్తమలో విందుల పసందు**

- బర్త్‌డే పార్టీలు, ఎంగేజ్‌మెంటు ఫంక్షన్లు, వివాహేతర శుభకార్యాలకు, కార్పొరేట్ మీటింగులు, సెమినార్లు, గెట్ టుగెదర్లు మరియు కాన్ఫరెన్స్‌లకు అత్యాధునిక వసతులతో, అన్ని హంగులతో బేంక్వెట్ హాల్స్ (అన్ని రకముల ఎలక్ట్రానిక్ - సౌండ్, మ్యూజిక్, వీడియో పరికరములతో సహా)
- ప్రతి రోజూ వివిధ రకాల వెజ్&నాన్‌వెజ్ స్పెషల్ బఫే లంచ్ రూ. 160/-లకే

మరెన్నో వసతులతో మీకు స్వాగతం పలికే
మీ డి.ఆర్.ఉత్తమ ☆ ☆ ☆ హోటల్

DR UTTHAMA HOTEL

23/976, Dhandayudha Puram, Nellore - 3. Phones : 2317777 - 10 Lines

## వృధా అయిపోయిన ఉదయలక్ష్మి హెచ్చరిక

సునామి ప్రమాదాన్ని అందరి కంటే ముందుగా పసిగట్టడంలో ప్రకాశం జిల్లా కలెక్టర్ చూపిన చొరవను ఉన్నతాధికారులు అర్థం చేసుకోలేక పోవడం చర్చనీయాంశమయ్యింది. ప్రకాశం కలెక్టర్ ఉదయలక్ష్మి ఆ దినం పొద్దునే కొత్తపట్నం సమీపంలోని ఒక మత్స్యకారుల కాలనీకి వెళ్లిందట. ఆమె అక్కడ వుండగానే సముద్రంలోని మార్పులను మత్స్యకారులు గమనించి. ఆమెను తీరానికి తీసుకవెళ్లి చూపారు. సముద్రం మెల్లమెల్లగా పైకి ఉబ్బినట్లు కన్పించడం; అలలు మాములు కంటే ముందుకు తోసుకుని రావడం గమనించిన ఆమె అక్కడ నుంచే చీఫ్ సెక్రటరీ మోహన్‌కందాకు ఫోన్ చేసి. సముద్రంలో ఏదో తెలియని ప్రమాదం కన్పి

తరువ 7వ పేజీలో

# చర్చలింక కల్లే!

నక్సలైట్ల సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. హింసే తమ జీవన మార్గంగా మలుచుకున్న నక్సలైట్ల చేత శాంతి జపం చేయించడానికి రాజశేఖరరెడ్డి ప్రభుత్వం గత ఆరు నెలలుగా జరుపుతున్న ప్రయత్నం పెద్ద కుదుపుకు లోనయ్యింది. పరిస్థితి పూర్తిగా అదుపు తప్పింది. ప్రభుత్వం చేతి నుంచి పోలీసుల చేతికి వెళ్లిపోయింది. అది అదుపు తప్పిందా లేక ప్రభుత్వమే అప్పచెప్పిందా అన్నది ప్రశ్న. చర్చలు, కాల్పుల విరమణ, ప్రజాస్వామ్య హక్కులు, మధ్యవర్తుల మంతనాలు, పర్యవేక్షక కమిటీ నియంత్రణ వంటివన్నీ గాలిలో కలిసిపోయి పోలీసులు ఒక ప్రక్క, నక్సలైట్లు మరొక ప్రక్క రణ హుంకారాలు చేస్తున్నారు. ఈ రెండు వారాలలోనే నాలుగైదు జిల్లాలలో నెత్తురు మడుగులు కట్టింది. పదిహేను ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసి పోయాయి. పోలీసులు, నక్సలైట్లను వేటాడుతున్నారు. అడవులలోకి వెళ్లి మరీ వెతుకుతున్నారు. ఎదురు పడితే కాల్పులు తప్పడం లేదు. కాల్పులు జరిగినప్పుడల్లా చావులూ తప్పడం లేదు. నక్సలైట్లు కూడా ఇందుకు సిద్ధంగానే వున్నట్లున్నారు. పోలీసులు తుపాకి పేల్చిన ప్రక్క క్షణం నుంచే వారు కూడా నరహత్యలు మొదలు పెట్టారు. గ్రామాలలో సులభంగా దొరికే సర్పంచులను, కార్యదర్శులను నిర్ధాక్షిణ్యంగా నరుకుతున్నారు. పోలీసు ఇన్ఫార్మర్లనే అనుమానం కల్గిన వారిని చిత్రహింసలు పెట్టి మరీ చంపుతున్నారు. తెలంగాణా జిల్లాలలో భయంకరంగా వుంది పరిస్థితి. ఎమ్మెల్యేలు, మంత్రులు జిల్లాలకు వెళ్లడానికే భయపడి

తరువ 6వ పేజీలో

**పాకిస్తాన్‌తో సంబంధాలు, నేపాల్ మావోయిస్టులతో కలసి యుద్ధ వ్యూహాలు చేయడం వల్లనే నక్సలైట్లను నిర్ధాక్షిణ్యంగా అణచివేయమని హుకుం జారీ చేసిందని చెప్తున్నారు. ఆ రెండు వదిలేస్తే తప్ప చర్చలు జరిపే స్వేచ్ఛ రాష్ట్ర ప్రభుత్వానికి కలగక పోవచ్చు.**

## పూళ్లకు వెళ్లడానికి మంత్రులే వణుకుతున్నారు

టిఆర్ఎస్ మంత్రి విజయరామరావు వారానికి రెండు రోజులు కూడా హైదరాబాద్‌లో వుండేవారు కారు. పెండింగ్‌లో ఫైళ్లు గుట్టలు గుట్టలుగా పడి పోతున్నాయని సిబ్బంది మొత్తుకున్నా సెక్రటరియేట్‌కు రావాలంటే కష్టపడే వాడు. వరంగల్ జిల్లాలోని తన నియోజకవర్గంలో గడపడమే ఇష్టం ఆయనకు. అది తనకు కొత్త నియోజకవర్గం కావడంతో ఎక్కువ కాలం అక్కడే గడిపి, గ్రామాలతో మంచి సంబంధాలు నెలకొల్పుకుని, ఏ గాలీ తోలని పరిస్థితులలోనూ గెలిచే గ్యారంటీ సంపాదించుకోవాలన్నది ఆయన తాపత్రయం. అటువంటి విజయరామరావు ఇప్పుడు నియోజక వర్గంలో ఎంత పెద్ద కార్యక్రమం వుందని పిలుపు వచ్చినా వెళ్లడం

తరువ 7వ పేజీలో




The Nelcast family acknowledge and appreciates the contribution on all its **Partners in Progress** -- Customers, Bankers, Suppliers, Employees and all others for their invaluable and un-stinted support.

**You** inspired us to grow from 600 to 60000 tonnes per annum. **You** also made us the largest producer of Ductile Iron Castings in the country and one of the largest foundries in India.

At Nelcast, we produce world-class castings and components from state-of-the-art facilities embellished with TS 16949 quality systems.

Our illustrious customers include Ashok Leyland, Tata Motors, TAFE, Mahindra & Mahindra, International Tractors, Tata Cummins, Rane, Dana Spicer, Eicher Motors, Axles India, ZF Steering, Automotive Axles, Indian Railways, Arvinmeritor, Resource, Sigma and Dobbie Dico.

**నెల్‌కాస్ట్ పురోగతిలో సహ భాగస్వాములైన** ఖాతాదారులు, బ్యాంకర్లు, వస్తు సరఫరాదార్లు, ఉద్యోగులు, శ్రేయోభిలాషులందరికీ నెల్‌కాస్ట్ కుటుంబం శిరస్సు వంచి ప్రణామం చేస్తున్నది. వారి అమూల్యమైన, అచంచలమైన మద్దతుకు కృతజ్ఞతలు చెల్లిస్తున్నది.

**600** టన్నుల నుంచి **60,000** టన్నుల ఉత్పత్తి సామర్థ్యానికి విస్తరించడానికి నెల్‌కాస్ట్‌కు ప్రేరణ మీరే; డక్టైల్ ఐరన్ కాస్టింగ్ తయారీలో దేశంలోని అత్యంత పెద్ద ఉత్పత్తి దారుగా నెల్‌కాస్ట్ ఉన్నతిని అందుకోవడానికి; దేశంలోని అతి పెద్ద ఫౌండరీలలో నాలుగవ స్థానం అలంకరించడానికి మీరందజేసిన స్ఫూర్తే కారణం.

**TS 16949** నాణ్యతా ప్రమాణాలతో కూడిన అత్యాధునిక పరికరాలు, ఉత్పత్తి వ్యవస్థ కల్గి వుండడంతో నెల్‌కాస్ట్ తయారు చేసే విడి భాగాలు కానీ, కాస్టింగ్స్ కానీ అంతర్జాతీయ ప్రమాణాలకు ధీటైనవిగా పేరు పొందాయి. అందువల్లనే అశోక్ లేలాండ్, టాటా మోటార్స్, టాఫే, మహేంద్ర & మహేంద్ర, ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్, టాటా కమ్మిన్స్, రానే, దానా స్పైసర్, ఎచ్చర్ మోటార్స్, అక్సిల్స్ ఇండియా, జడ్‌ఎఫ్ స్టీరింగ్, ఆటోమోటివ్ అక్సిల్స్, భారత రైల్వేలు, ఆర్విన్ మెరిటార్, రిసోర్స్, సిగ్మా మరియు డబ్బీ డికో వంటి ప్రసిద్ధ కంపెనీలన్నీ నెల్‌కాస్ట్ సేవలను వినియోగించుకుంటున్నాయి. ఈ ఘనత సాధనలో ఎందరెందరిదో కృషి వుంది; వారందరికీ ఈ శుభవేళ మా మనః పూర్వక నమో వాక్కాలు.

ISO 9001:2000 • TS 16949:2002

NELCAST LIMITED

34, Industrial Estate, Gudur - 524101. e-mail: nelcast@nelcast.com

## ఎవరీ విల్సన్

2వ పేజీ తరువాయి

పదవికి ప్రమాణ స్వీకారం చేయలేదు. టీచర్‌గా ఆయన డిపెప్ నిధుల లెక్కలు, మధ్యాహ్న భోజనంకు వాడిన బియ్యం నిల్వలు అప్పచెప్పవలసి వుందట. అదికాక టీచర్‌గా స్థానిక బ్యాంకులలో తీసుకున్న ఋణాలు తిరిగి చెల్లిస్తే తప్ప రాజీనామా ఆమోదించే అవకాశం లేదని కూడా ఒక మాట విన్పడుతున్నది.

మరొక ప్రక్క ఆయన గురించి కథలు కథలుగా సమాచారం వెలికి వస్తున్నది. మన్నంగిదిన్నెలో పని చేసేటప్పుడు ఎనిమిదవ తరగతి చదివే ఒక బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలైందట. అయితే అప్పటి కావలి ఎమ్మెల్యే ఆయనకు రక్షణగా నిలిచి, ఆ కేసు రిజిష్టర్ కాకుండా పోలీసును నిలువరించి, రాజీ చేశాడట. దానితో విల్సన్ కొంతకాలం వేణుగోపాలరెడ్డికి అనుచరుడిగా తిరిగాడు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికలలో కూడా తెలుగుదేశం పార్టీకి పని చేశాడట. అంతకు ముందు ఎన్నికలలో వేణుగోపాలరెడ్డి అసెంబ్లీకి పోటీ చేసినప్పుడు ఆయన పిఆర్వోగా వ్యవహరించాడు.

విల్సన్‌కు తెలుగుదేశం వాదులతో తప్ప, జిల్లాలో ఒక్క కాంగ్రెస్ వాదితో కూడా సంబంధాలు లేవు. ఆయనకు పదవి ఇవ్వమని ఒక్క జిల్లా ఎమ్మెల్యే కూడా సిఫార్సు చేయలేదు. నేరుగా ముఖ్యమంత్రి కరుణ పొందగలగడంతో ఆ అవసరం ఏర్పడలేదు. అదృష్టం అంటే అట్లా వుండాలి మరి.

గానా రాజకీయ వాదులను ఎంతగా భయపెడుతున్నదీ అర్థం చేసుకోవడానికి ఇదొక వుదాహరణ. మంత్రులే అంత పనికి పోతే 'మామూలు రాజకీయ వాదుల దుర్గతి ఇంకెంత జాలి గొల్పేటట్లుగా వుందో వూహించుకోవచ్చు.

## ఉదయలక్ష్మి

మొదటి పేజీ తరువాయి

స్తుందని చెప్పిందట. అయితే ఆయన అది విన్పించుకోకుండా, తాను అర్జంట్ మీటింగ్‌లో వున్నానని చెప్పి ఫోన్ పెట్టేశాడట. అయితే సముద్రం భయం కొల్పే రీతిలో మారుతుండడంతో ఆమె మరొక సారి చీఫ్ సెక్రటరీకి ఫోన్ చేస్తే ఆయన విసిగిస్తున్నావని తిట్టాడట. అయినా వదలకుండా ఆమె చీఫ్ సెక్రటరీ పేషిలోని అధికారులకు తన భయాలు వివరించారు. ఆమె అంత తాపత్రయ పడినా సెక్రటరియేట్‌లో ఏ అధికారి కూడా ప్రమాదాన్ని పసిగట్టలేక పోయారు. ఆ తర్వాత రెండు గంటలకు తమిళ నాడులో, మద్రాసు నగరంలో సునామి సృష్టించిన బీభత్సం టివి ఛానళ్లలో రావడం చూసిన అధికారులు అప్పుడు కలదెలుసుకుని, తీర ప్రాంతం కలెక్టర్లకు ఫోన్లు చేయడం మొదలు పెట్టారు. ఉదయలక్ష్మి గారు మొదట చెప్పినప్పుడే మేల్కొని, తతిమా కలెక్టర్లను హెచ్చరించి వుంటే కొంతలో కొంత ప్రాణ నష్టం నివారింపబడి వుండేది.

## వణుకుతున్నారు

మొదటి పేజీ తరువాయి

లేదు. సెక్రటరియేట్‌ను వదలకుండా అంటిపెట్టుకుని వుండి పోతున్నారాయన. అందుకు కారణం నక్సల్స్ భయం. నియోజక వర్గ గ్రామాలలో తిరగడం అంటే ప్రాణం మీదకు కొని తెచ్చుకోవడమే అనే అభిప్రాయానికి వచ్చేశారాయన. గత రెండు వారాలుగా అదుపు తప్పి పోతున్న నక్సల్స్ సమస్య తెలం

## నెల్లూరు ముచ్చట్లు

6వ పేజీ తరువాయి

చౌదరి 25వేలు, హైదరాబాద్‌కు చెందిన పి.చంద్రశేఖర్‌రెడ్డి 25వేలు, ఎరగడ్డల వ్యాపారి శేషయ్య సత్యం 10,116, డాక్టర్ కౌశలమ్మ 10,116, నెల్లూరు రవీంద్రభారతి స్కూల్ 10వేలు, వైభవ్ ఫౌండేషన్ అధినేత ఎన్.నగేష్‌రెడ్డి 10వేలు, నెల్లూరుకు చెందిన సివి నరసయ్య, మురళీకృష్ణా హోటల్ వారు చెరి 10వేలు, విజయవాడకు చెందిన పివిఆర్‌కె మూర్తి 10వేలు అందచేసినట్లు వివరించారు. దయగల హృదయులు తమ విరాళాలతో ఫౌండేషన్‌కు చేయూత నివ్వాలన్నారు.

### పెన్షనర్ల అసోసియేషన్ సభ

నెల్లూరు జిల్లా పెన్షనర్ల అసోసియేషన్ సమావేశంలో 19వతేది పిఆండ్‌టి హాల్‌లో జరిగింది. సభకు ప్రముఖ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ రబ్బానీ బేగం ముఖ్య అతిథిగా వచ్చారు. కంటిని గురించి ప్రతి ఒక్కరూ జాగ్రత్త తీసుకోవాలని, తరచూ పరీక్ష చేయించుకోవాలని, కంటి జబ్బులను నిర్లక్ష్యం చెయ్యకూడదని స్వచ్ఛమైన తెలుగు భాషలో సంతృప్తికరంగా చెప్పారు. పెన్షనర్లు కంటి జబ్బులను గూర్చి అడిగిన సందేహాలను తీర్చారు. సమాజం తరపున డాక్టర్ రబ్బానీ బేగంకు మెమొంటో బహూకరించారు. చెన్నకేశవులు సభను ప్రారంభించారు. సమాజం అధ్యక్షుడు పి.కృష్ణారావు సభను నిర్వహించారు. పెన్షనర్లు సమైక్యంగా వుండి లాభాలు పొందాలన్నారు. సెక్రటరీ పిఎస్ రామానుజాచార్యులు పెన్షనర్లకు రావలసిన వివిధ బకాయిలను గూర్చి వివరించారు. ఆయన సేవలను గుర్తించి సత్యనారాయణ ఆయన్ను సత్కరించాడు. సభ పెన్షనర్ల అభిమానం పొందింది. సునామి బాధితులకు ఒక్కో పెన్షనరు వంద రూపాయలు విరాళమివ్వమని కోరారు.



రోటరీ క్లబ్ నెల్లూరు సౌత్ ప్రకాశం జిల్లా డిజిపేటవాసుల కోసం కంటి చికిత్సా శిబిరం ఏర్పాటు చేసిన సందర్భంలో మాట్లాడుతున్న క్లబ్ అధ్యక్షులు వాకాటి విజయకుమార్‌రెడ్డి నేతాజీ స్కూల్ సుబ్బారెడ్డి, డాక్టర్లు పెంచలయ్య, చెన్నయ్య మంజుల.




